## ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం: 155

# అది కేవలము విధేయతయైయున్నది అంతే

## (It is just obedience- that's all)

అపొ.కా. 5:29-32, "అందుకు పేతురును అపొస్తలులును - మనుష్యులకు కాదు.. దేవునికే మేము లోబడవలెనుగదా. మీరు మ్రానున వ్రేలాడదీని సంహరించిన యేసును మన పితరుల దేవుడులేపెను. ఇశ్రాయేలునకు మారుమనస్సును పాపక్షమాపణను దయచేయుటకై దేవుడాయనను అధిపతిని గాను తన దక్షిణహస్త బలముచేత హెచ్చించియున్నాడు. యేసును, "దేవుడు తనకు విధేయులైన వారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు ఈ సంగతులకు సాక్షులమై యున్నాము".

ఒకసారి ఈ దినము యొక్క వర్తమానికుడు ఈ విధముగా చెప్పాడు: ఈ ఉదయమున నేను ఇక్కడకు వస్తూ యుండగా, దానిని చదువుచూ నేను ఇక్కడ దానిని పట్టుకొనియున్నాను. ఏదో నాతో ఈలాగున చెప్పింది. "నీ గదిలోనికి వెళ్ళుము; రెండు అనువాదములు చిట్టాను తీసుకొనుము" లేదు. అది కేవలము విధేయతమైయున్నది, అంతమట్టుకే, నేను లోపలకు నడిచివెళ్ళి, ప్రకటన 17వ అ॥ను తీసుకొన్నాను, నేనునుకొన్నాను. "దేనికొరకు నీవు నన్ను దానిని చదవమను చున్నావు"? మరియు నేను దానిని చదువుట ప్రారంభించాను. నేను దానిని తాకిన వెంటనే, "అది అక్కడే యున్నది". పెన్సిల్ తీసుకొని నేను దానిని వ్రాసి యున్నాను. నేనన్నాను. "అది అక్కడే యున్నది". (1)

ఆయన వాక్యము నొద్ద దేవునికి లోబడినప్పుడు, అప్పుడు పిలిప్పు తన పనిని పూర్తిచేశాడు. అతడు పెంతికొస్తు నొద్ద పొందిన బ్రతికింపచేయు ఆ శక్తియే, అతనిని దూరముగా కొనిపోయినది, అతని శరీరమును బ్రతికించినది. ఎన్నో మైళ్ళు, మైళ్ళు దూరముగా ఆత్మలో అతడు తీసికొని పోబడ్డాడు మరియు తరువాత ఎక్కడో మరొక దేశములో కనబడ్డాడు బ్రతికింపు చేయు దేవుని శక్తి (ఆది.కా. 8:26-40), మరియు మనము పెంతికొస్తు యొక్క ఆత్మతో నింపబడిన వారమైతే (తె॥త॥ దారుడు), యేసును మృతుల లోనుండి లేపిన అదే శక్తి మీ మధ్యమైన జీవితాలలో అది జీవించియున్నట్లైతే... (రోమా 8:11).

ఈ బ్రతికింప చేయు శక్తితోయున్న మరొక మనిషిని మనము తీసుకొందాము. ఎంతో కాలము క్రితము హనోకు అను పేరుగల ఒక మనిషియున్నాడు. హనోకు దేవునితో నడిచియున్నాడు. దేవుడు ఏది చేయమని చెప్పినను, హనోకు ఒక్క మాటను ఎన్నడూ తప్పిపోలేదు. అతడు దేవునితో నడిచాడు. (హెబ్రీ 11:5-6; అది 5:22-24). అతడు ఏమైయున్నాడు? అతడు ఒక దేవుని కుమారుడై యున్నాడు అతడు ఆ దినమునకు పిలువబడిన ఒక పక్షి రాజుయైయున్నాడు. ఆ సమయము వచ్చినపుడు, అతడు ఎంతో నిండుగా బ్రతికింపచేయు శక్తితో యున్నాడు..... గుర్తుంచుకోండి. అతడు మూడు వందల యేండ్లు దేవుని ముందు నడిచియున్నాడు. అతడు ఆయన మాటను ఒక్కసారి తప్పిపోలేదు. ఒక్కసారి కూడా అతడు తనకైతాను తప్పుగా ప్రవర్తింపలేదు. అతడు ఒక్కసారి తప్పుగా ప్రవర్తింపలేదు. దాని అతని సాక్ష్యమును కాపాడుకొని యున్నాడు. దేవుడు అతనిని వెళ్ళిచేయమని చెప్పిన సమస్తమును, అతడు వెళ్ళి చేసియున్నాడు. దానిని గూర్చి అతడు ఏమీ వాదించలేదు. అతడు సరిగ్గా వెళ్ళి దానిని చేశాడు. ఎవరు ఏమి తలంచినప్పటికి లెక్కకాదు, అతడు వెళ్ళి దానిని చేశారు. ఎందుచేత? అతడు సంపూర్ణముగా బ్రతికింపచేయు శక్తిచేత నిండియున్నాడు.

ఆ వృద్ధుడు చనిపోవలసిన సమయము వచ్చినపుడు దేవుడు క్రిందికి ఒక నిచ్చెనను పంపియున్నాడు, మరియు అతడు పైకి గృహమునకు నడిచి వెళ్ళిపోయాడు. ఆయన అతనిని బ్రతికింపచేసి, ఎత్తబడుటలో అతని మర్త్యమైన శరీరమును కొనిపోయేను. ఆమెన్. అదే ఆ బ్రతికింపచేయు శక్తి, ఇమ్మానుయేలుగా, దేవుని కుమారుడుగా యుండుటకు యేసు జన్మించాడు. ఒక మనిషిలో దేవుడు సంపూర్ణముగా వ్యక్తపర్చు కొనుటయై యున్నది... (యోహాను 1:1-3, 14; 1తిమోతి 3:16). ఆ ప్రవక్త ద్వారా బాప్తిస్మము పొందుచుండగా, యెర్దాను నదియొద్ద పరిపూర్ణమైన విధేయుడుగా అతనిని ఆయన కనుగొనెను (యోహాను 1:29-34బీ మత్తయి 3:13-17). అతడు ఆయనకు లోబడిన నీళ్ళలో నుండి బయటకు వచ్చిన వెంటనే, పరలోకము యోహానుకు తెరవబడింది. పరలోకమునుండి పావురము దిగివచ్చుటను అతడు చూస్తున్నాడు. "ఈయన నా ప్రియకుమారుడు", అని చెప్పుచున్నాడు. చూడండి, పరిపూర్ణమైన విదేయత, విధేయుడిగా ఆత్మ ఆయనను కనుగొన్నది.

ఇప్పుడు, యేసు పైకి వచ్చిన ఆ బ్రతికింపచేయు శక్తి, ఆ దినము వాక్యము యొక్క ప్రతి వాగ్దానమును ప్రత్యక్షపర్చుటకు బ్రతికించియున్నది. నిజమైన పరిశుద్ధ ఆత్మ, ఈ ఘడియ యొక్క వాగ్దానమును అది ప్రత్యక్షపర్చుతుంది.

అతడు సంపూర్ణముగా విధేయుడు కానంత వరకు దేవుడు ఎన్నడూ అబ్రహామును దీవించియుండలేదు. అతని తండ్రిని ఆయన తీసుకొన్నాడు. ఆ వృద్ధుడు ఎల్లప్పుడు చారులోని ఒక వెంట్రుకవలె యున్నాడు. ఆ ఉచ్ఛరణను మన్నించండి. అయితే అతడు ఎల్లప్పుడు పొరపాటై యున్నాడు, మరియు అబ్రహాము.....తరువాత అతడు లోతును కలిగియున్నాడు. తరువాత చివరగా అతడు అక్కడకు వెళ్ళియున్నాడు (సొదొమ, ఆది 13:5-13). మరియు లోతు తన్నుతాను వేరుచేసుకొన్న తరువాత, అప్పుడు దేవుడు అబ్రహాములో అన్నాడు, లేచి ఈ దేశము గుండా నడువుము, దీని నంతా నేను నీకు ఇచ్చియున్నాను. అదంతయూ నీదే". (ఆది 13:14-18), చూడండి? అబ్రహాము సంపూర్ణముగా విధేయత చూపనంత వరకు, ఆయన ఎన్నడూ అతనిని సంపూర్ణముగా దీవించలేదు.

నీవు ఎక్కడ యున్నప్పటికి, నీవు సంపూర్ణముగా దేవుని యొక్క వాక్యమునకు లోబడువరకు, నా సహోదరీ, సహోదరులారా, నీవు ఎన్నడూ దేవుని నుండి ఏమియు పొందలేవు, మరియు దేవుని మన్ననను పొందలేవు. దానిని అర్ధ హృదయముతో సమీపించుట ద్వారా, నిన్ను నీవు దౌర్భాగ్యుడిగా చేసికొంటావు అవును. (5)

ఇప్పుడు, మరొక సంగతి ఎంతోకాలమునుండి నా హృదయములో యున్నది. సంఘమా, దాని కొరకు ప్రార్థించండి. ఇక్కడయున్న ప్రజలందరికి తెలుసు అదేమనగా నేను ఎన్నడూ ఈ ప్రాంతములో యుండుటను బట్టి తృప్తిచెందియుండలేదు. సంఘమునకు చెందియున్న, మా అత్తగారి చిన్న స్థలములో నేను గడ్డిని కత్తిరిస్తున్నపుడు, ఆ స్థలము....నేను మెట్ల మీద కూర్చొనివున్నాను, మరియు పరిశుద్ధాత్ముడు నాతో మాట్లాడి యున్నాడు. ఆయన అన్నాడు, "అబ్రహాము వలె నీవు సంపూర్ణముగా నాకు లోబడువరకు నేను నిన్ను ముందుకు దీవించలేను". చూడండి? దేవుడు అబ్రహాముతో తన్ను తాను వేరుచేసికొని ఆయన యొద్దకు వెళ్ళమన్నాడు. అతడు అలాగున చేసినపుడు, అతనితో పాటు తన తండ్రిని, తన సోదరుడైన

లోతను తనతో పాటు తీసుకొని వెళ్ళాడు. అబ్రహాము సంపూర్ణముగా విధేయత చూపంత వరకు, అక్కడ దేవుడు అతనికి ఏమి వాగ్దానము చేసియున్నాడో ఒక పరిపూర్ణముగా నెరవేర్చవలసినది యున్నది. (6)

క్రీస్తుకు విధేయత చూపుట వలన మాత్రమే జీవము వస్తుంది. ఆయనే జీవమై యున్నాడు. మనము తప్పక నెరవేర్చ వలసిన షరతును ఆయన కలిగి యున్నాడు. ఈ షరతును నెరవేర్చుట ద్వారా... మనము అబ్రహామును గూర్చి ఆలోచించినట్లుగా, అతడు దేవుని సమ్మెను, మరియు అది అతనికి నీతిగా ఎంచబడెను. అది అతనికి నీతిగా ఎంచబడిన తరువాత, అతని యొక్క విశ్వాసమును స్వీకరించి నందుకు నిర్ధారణగా, ఆయన అతనికి సమ్మతిముద్రను ఇచ్చెను (రోమా 4:1-12), (7)

ఇప్పుడు, అబ్రహాము నూటపదిహేను సంవత్సరముల వయస్సు గలవాడై యుండి ఇరవైఐదు సంవత్సరములు ఆ కుర్రవాడికొరకు (ఇస్సాకు) కనిపెట్టాడు, ఇప్పుడు ఆ కుర్రవాడు ఇక్కడ యున్నాడు... జనములకు తండ్రిగా యుండుటకు, ఈ దేవుని వాగ్దానమును చూస్తూ ఎన్నడైనా సంభవించబోయే ఆ ఒకే ఋజువును నాశనము చేయబోవుచున్నాడు. తరువాత దానిని నాశనము చేయవలసినదిగా అడుగబడ్డాడు. కారణము దేవునికి సంపూర్ణ విధేయత చూపువరుసలో వడి సిద్ధమైనపుడు (8)

ఆ విధముగా ఇస్సాకు యొక్క చిన్న తలను వెనుకకు నెట్టి, అతని రొమ్ములో చెయ్యి పెట్టి, ఒరలోనుండి కత్తిని తీసి, తన తల వెంట్రుకలను వెనుకకు లాగి, ఆ రీతిగా కత్తిని పైకిలేపినపుడు, అతని గుండె ఉక్కిరి బిక్కిరి అగుచున్నది. దాని వెనక్కి మ్రింగివేసి, "ఇస్సాకు, నా కుమారుడా, నీకు వీడ్కోలు". అన్నట్లుగా యున్నది. తన చేతిని ఎత్తినప్పుడు, సంపూర్ణమైన విధేయతలో (9) పరిశుద్ధాత్ముడు అతని హస్తమును పట్టుకొన్నాడు. (ఆవా 22:1-19) (8)

మరొకసారి: ఇస్సాకును తీసుకొని, భందించిన తరువాత అబ్రహాము, అతడు సహజమైన కుమారుడు, అతని ప్రామాణమును తీయుటకు బలిపీఠము మీద ఉంచెను; మరియు అప్పుడు దేవుని యొక్క ప్రేమకు విధేయతగా అతని ప్రణమును

తీయుటకు ఆరంభించెను. అతడు అలాగున చేసినపుడు, ఎదో సంభవించియున్నది. అతనికి ఒక స్వరము ఈలాగున చెప్పుచున్నది. "అబ్రాహామా, నీ చేతిని నిలువుము, ఆ బిడ్డకు హానిచెయ్యవచ్చు. ఏలయనగా నీవు నన్ను ప్రేమించుచున్నావని నాకు తెలుసు.

అతడు ఏమి చేయుచున్నాడు? అబ్రాహాము యొక్క సంతానమునకు ఒక సాక్ష్యము, "నిచ్చుచున్నాడు". నీచేతిని నిలుపుము; ఆ బిడ్డకు హాని చెయ్యవద్దు. నీవు నన్ను ప్రేమించుచున్నావని "నాకు తెలుసు. మరియు అబ్రాహాము వెళ్ళి పొట్టేలును పట్టుకొని అతని కుమారునికి మారుగా దానిని వధించెను (1) ఆ స్థలమునకు యెహోవా–ఈరే అని పేరు పెట్టెను. (10)

నీవు విధేయుడిగా నడుస్తూ, కనీసము ఏదైనా తప్పు చేసినట్లైతే నిన్ను అపుటకు అక్కడ పరిశుద్ధాత్ముడు యున్నాడు. నీవంటావు. "నేను ఎన్నడైనా పరిశుద్ధాత్మను పొందగలనా అని ఆశ్చర్యపడుచున్నాను. బహుశా నేను భిన్నముగా ప్రవర్తిస్తానేమో" నీవు కలతపడవద్దు, అది పరిశుద్ధాత్మడై యున్నట్లైతే ఎక్కడ నిన్ను అపాలా, ఎక్కడ నిన్ను ప్రారంభించాలో ఆయనకు తెలుసు. ఆయన తన చేతిలో బటన్ను కలిగి యున్నాడు. నీవు చూడు? ఎప్పుడు ప్రారంభించాలో, ఎప్పుడు ఆపాలో ఆయనకు తెలుసు. కేవలము నిన్ను నీవు ఆయన కనికరమునొద్ద విసురుకొనుము.. వాగ్దాన భూమికి వెళ్ళే వారి యొక్క ప్రయాణములోని మాధిరులలో ఇశ్రాయేలు దానినే కనుగొన్నది. చెరువులన్నీ ఎండిపోయినవి. అవును, ఆయన వాగ్దాన వాక్యమునకు విధేయతతో కూడిన వారి ప్రయాణము, వారు కనుగొన్న చెరువులన్నీ ఎండిపోయినవి.

ఇప్పుడు, వారి ప్రయాణము కొరకు ఆ చెరువులు అనుకొనదగినవి అని వారు కనుగొన్నారు.. దేవుని యొక్క వాక్యమునకు విధేయత చూపుచూ నీవు ప్రయాణము చేయబోవు చున్నట్లైతే, దీనిలో మరియు దానిలో చేరినట్లైతే, ఈ ప్రపంచములో అప్పుడు ఏచెరువు దానిని బలపర్చబోవుట లేదని నీవు కనుగొంటావు, ఏ మాత్రము బలపర్చదు. నీవు ఒక వ్యక్తి వై యున్నావు. ఆయన కోరినట్లుగా దేవుడు నిన్ను నడుపగోరుచున్నాడు. అలాగైతే దానినే ఈ రోజున మనము కనుగొన్నాము, అన్ని చెరువులు ఎండిపోయినవి.

కాని వాగ్దానము, ఆయన వాగ్దానమును పాటించే ఆయన ప్రజలకు, దేవునితో అది ఎల్లప్పుడు యధార్థముగా యున్నది. వారికి అవసరమైన సమస్తమును సరఫరా చేస్తానని ఆయన వాగ్దానము చేశాడు, కాబట్టి ఆయన దానిని చేశాడు. ఖాళీగా, ఎండిపోయిన చెరువుల మధ్యలో దానిని కొంచెము ఆలోచన చెయ్యండి, అరణ్యములో వారి ప్రయాణములో ఇశ్రాయేలు ఫిర్యాదు చేయుచున్నారు. ఆయన యొక్క పరిచారకుడైన నాయకుడు, ప్రవక్తయైన మోషేను ఆయన ఒక ప్రక్కకు పిలిచి, చీల్చబడిన బండ ద్వారా, ఆయన ఒక జీవజలపు ఊటను తెరచెను, ఆ ప్రకారము ఆయనను నమ్ము పిల్లలు నశించరు (నిర్గమ 17:1-7).

ఈ దినమున, అది కృపను గూర్చి నాతో మాట్లాడుతుంది. మనము అర్హులము కాదు. మనము చేసిన విధానమును బట్టి, మనము జీవించిన విధానమును బట్టి మనము ఎన్నదగిన వారము కాదు. (12)

విశ్వాసము మోషేను దీనత్వపు మార్గములోనికి నడిపించింది. అక్కడ ఒక యవ్వన ఫరో యున్నాడు; అక్కడ యవ్వన మోషే వున్నాడు వారిలో ఇద్దరూ అవకాశమును కలిగియున్నారు. ఐగుప్తు కలిగియున్న ఆ గొప్ప ధనసంపదలన్నీటి కంటె, తన ప్రజల యొక్క నిందను గొప్ప భాగ్యముగా మోషే చూసియున్నాడు. (హెబ్రీ 11:23-27), విశ్వాసమును బట్టి వాక్యములో ఎఅతని విశ్వాసము ఏమి చెప్పిందో, అతడు దానినే వెంబడించాడు. అది అతనిని విధేయత మార్గమునకు నడిపించింది, చివరగా అది అతనిని మహిమకు, అమర్త్యతకు, దేవుని సన్నిధిలో ఎన్నడూ చనిపోని స్థానమునకు నడిపించింది.

దృశ్యము మరియు పంచేంద్రియములు, ఇంద్రజాలము, ఫరోయొక్క మరణమునకు, ఐగుప్తు నాశనమునకు, (అతని దేశము) నడిపించినది. అప్పటి నుండి అది ఎన్నడూ తిరిగి వెనుకకు రాలేదు.

అక్కడే నీవున్నావు. దీనివైపు చూసినపుడు, నీవు చనిపోతావు, దానివైపు చూసినపుడు, నీవు బ్రతుకుతావు. ఇప్పుడు, నీ ఎంపికను చేసికొనుము. (13).

ఇప్పుడు, మొదటగా మనము ఈ వర్తమానము యొక్క ఒకరమైన నివేధికను మనము పొందుతాము. ఐగుప్తు నుండి బయటకు వచ్చి, పాలస్తీనాకు వెళ్ళు

ప్రయాణములో ఇశ్రాయేలు యున్నది. మరియు ప్రభువు వారితో యున్నాడు. ఇశ్రాయేలు ముందు లేచిన ప్రతి శత్రువు, వారి మార్గమునుండి తొలగించబడ్డారు. ఏలయనగా వారు ఆయన ఆజ్ఞకు విధేయతగా నడిచినంత కాలము, వారికి ముందు కందిరీగలను పంపి శత్రువులను తరిమివేస్తానని దేవుడు చెప్పాడు. (నిర్గమ 23:20-3). ఆపని ఎన్నడూ అతి పెద్దదికాదు. అమాలేకీయులు, లేక ఆ దినమున యున్న రాక్షసులు ఇశ్రాయేలుకు ఏమియు లెక్కకాదు, ప్రయాణములో వారు కొద్ది మనుష్యులైనను, వారు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు లోబడుచుచున్నారు. కాబట్టి వ్యతిరేకత ఎంతైనను లెక్కకాదు, ఏలయనగా ఆయన వాగ్దానపు మాటలు ఇశ్రాయేలుతో ఎన్నడూ తప్పిపోలేదని దేవుడు చూసియున్నాడు.

కాబట్టి పాత నిభంధనలోని ఇశ్రాయేలు, క్రొత్త నిబంధనలోని వధువుకు మాదిరిగా యున్నది. లోకములో నుండి బయటకు వచ్చి, కానాను మార్గములో సాగిపోవుట, లేక మనము వెళ్ళే కానాను, వెయ్యేండ్ల పాలన, (14)

కాని, ఓ, సోదరుడా, ఆ ఆనవాలు (పరిశుద్ధాత్మ), ఒక్కసారి నీ హృదయముపై యుంచబడినపుడు, అది నీలో యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమై యున్నది, ఎదో సంభవించి యున్నది (నిర్గ 12:13), అక్కడ విరియునిన్ను ప్రక్కకు త్రిప్పలేదు. నీవు దేనికి చెందియున్నావో నీకు తెలుసు.

సంపూర్ణమైన వాక్యమునకు, నీ సంపూర్ణ విధేయత, ఆనవాలుకు నిన్ను అర్హునిగా చేస్తుంది. మరి ఇంకేమియు లేదు. “జీవ వృక్షమునకు హక్కుగల వారగునట్లు, ఆయన ఆజ్ఞలన్నియూ పాటించువాడు ధన్యుడు”. (ప్రకటన 22:14) (15).

కొనుగోలు చేయబడినదని మరియు అది అంగీకరించబడియున్నదని, ఆనవాలు ఒక ఋజువై యున్నది. ఇప్పుడు, నీవు ధరను చెల్లించనంత వరకు నీవు రైలురోడ్డు వెలనుండి నీవు ఆనవాలును పొందలేవు. మరియు నీవు ధరను చెల్లించబోయే ఒకే మార్గము...నీవు సరిగ్గా దానిని చెల్లిస్తావు. దానిని నమ్ముతావు; దానిని అంగీకరిస్తావు!

దేవుని యొక్క సంపూర్ణమైన వాక్యమునకు నీ సంపూర్ణమైన విధేయత నిన్ను అనవాలుకు  అర్హునిగా చేస్తుంది. సంపూర్ణమైన విధేయత, దానిలో ఒక భాగం

కాదు, నీ సంఘుశాఖ వెళ్ళగలిగి నంతదూరము కాదు, కాని దానిలోయున్న సమస్తము, వాక్యమునకు సంపూర్ణ విధేయత, అది క్రీస్తు యైయున్నాడు. నిన్ను క్రీస్తులోనికి తెస్తున్నాడు.

సంపూర్ణమైన, పరిపూర్ణమైన విధేయత, నిన్ను మరియు వాక్యమును ఒక్కటిగా యుంచుతుంది. దానిలో ప్రతి భాగమును నీవు నమ్ముతావు, మరియు దానిలోయున్న సమస్తము నీలో యున్నది, మరియు అది నీ ద్వారా పని చేయుటను నీవు గమనిస్తావు.

దేవుని యొక్క సంపూర్ణమైన వాక్యమునకు, నీ సంపూర్ణ విధేయత అనవాలుకు నిన్ను అర్హునిగా చేస్తుంది. తరువాత నీవు ప్రార్థించినపుడు, మన ప్రార్థన హాజరుపర్చుటకు మనకు తప్పక ఆనవాలు యుండాలి. “నేను ప్రార్థిస్తాను ప్రభువా, నీవు చెప్పినట్లైతే, నిజముగా నేను ప్రార్థన చేయుటలేదు…” బాగుంది, నీవు అక్కడికి వెళతావు నీవు సరిగ్గా ఆపివేయ గలవు.

చూడు? ముందు వెళ్ళి ఆనవాలు తెచ్చుకొనుము. కారణము అనవాలునే ఆయన గుర్తిస్తాడు. చూడు? అవునండి. మనము ప్రార్థన చేయునపుడు, మనము తప్పక ఆనవాలును హాజరుపర్చాలి. “ప్రభువా, నేను నీకు సంపూర్ణముగా లోబడి యున్నాను. నేను నా పాపముల కొరకు పశ్చాత్తాప పడ్డాను. నీవు నన్ను క్షమించి యున్నావని నేను భావిస్తాను. నేను ప్రభువైన యేసు క్రీస్తునామములోనికి బాప్తిస్మము పొందియున్నాను (అ॥కా॥ 2:38). పరిశుద్ధాత్ముడు నామీద యున్నాడు. ఇప్పుడు, నీ మహిమ కొరకు నాకు ఒక అవసరత యున్నది. ప్రభువా, నేను దాని కొరకు అడుగుచున్నాను. ఇప్పుడు అది నీదై యున్నది”.

అలాగైతే అప్పుడు ఏదో అక్కడ లంగరు వేయబడింది. అది నీదైయున్నది. కాబట్టి అది అంతా సమాప్తమైనది. అది అంతయూ సమాప్తమై పరిష్కరించబడింది. “నేను దీని కొరకు అడుగుచున్నాను. నేను దాని కొరకు అడుగుచున్నాను. నీ మహిమార్థమై అది నాకు కావాలి”. చూడండి? ఇప్పుడు దానిని వినుము. తరువాత ఆయన నీకు దానిని సరిగ్గా ఇస్తాడు. అప్పుడు నీకు తెలుసు, అది నీదైయున్నది. అది మన పిల్లలతోను ఆవిధానములో నేయున్నది; మనము రక్తమును అన్వయిస్తాము. దానిని నమ్ముతాము. అది అంతవరకే.

మంచిది, అప్పుడు ఆయన ఏమి చేస్తాడు? అప్పుడు నీవు నీ యొక్క ప్రార్ధనతో ఆనవాలును హాజరుపర్చుతావు. అది చూపునదేమనగా దేవుని యొక్క సంపూర్ణమైన వాక్యమునకు, నీవు సంపూర్ణముగా విధేయతకు వచ్చియున్నావు. నీవు ఆనవాలును కలిగి యున్నప్పుడు అది "చూపునదేమనగా, నీవు ప్రతిమాటకు లోబడియున్నావు; అప్పుడు నీవు మరియు వాక్యము. ఒక్కటైయున్నది. ఇప్పుడు నీవు ఏమైయున్నావో, దానిని మాత్రమే నీవు అడుగుచున్నావు.

అలాగైతే, ఎందుకు, 'నీకు తెలుసు. నేను ఈ చేతితో చెప్పినట్లైతే, "చెయ్యి, నాకు లోబడును. ఆ చేతి రుమాలును అందుకో", అది దానిని చేస్తుంది. చూడండి? చూడండి? చెయ్యి నాకు లోబడును. ఎందుచేత? అది నాలో భాగమైయున్నది. చూడండి? అలాగైతే నీవు మరియు వాక్యము ఒక్కటైనప్పుడు అప్పుడు ప్రతి వాగ్దానము....దేవునికి మహిమ! ప్రతి వాగ్దానము నీదైయున్నది. అది నీకు లోబడుతుంది. చూడండి? అలాగైతే నీవు ఏమి చేయగోరుచున్నావో. నీవు కనిపెట్ట గోరుచున్నావు.

నీవు నీచేతిని నిప్పులలో ఉంచి, నీవు దానిని చెయ్యి అంటావా ఓ, లేదు, లేదు. చూడండి? కాని అగ్నిలో ఏదో యున్నది, నేను తప్పక దానిని అందుకోవాలి, అక్కడ ఏదో యున్నది అంటే అది నాకు లోబడుతుంది. అది నిజము. చూడండి? నీవు ఏమి చేయగోరుచున్నావో దానిని గమనించగోరుచున్నావు.

ఆ కారణమును బట్టియే పరిశుద్ధాత్ముడు అరుదుగా బయటకు ఇవ్వబడతాడు. ఆకార్యములు, నాభావము మీరు గ్రహించారా. ఏలయనగా ఎవరో.... నీవు దానిని చేయగోరుటలేదు....అయితే ఒక నిజమైన దేవుని యొక్క సేవకుడు, దానితో ప్రదర్శన చెయ్యడు. మీరు చూడండి? అది ఒక ప్రదర్శన చేయుటమైయున్నది.

మనము ప్రార్థించునపుడు, మనము ఆనవాలును హాజరుపర్చుతాము; అది చూపునదేమనగా, మనము సంపూర్ణముగా లోబడియున్నాము. (16)

సాతానుడు హవ్వకుంటే చురుకైనవాడు (ఆది 3:1-7). ఆమె కనీసము అక్కడ చిత్రములోలేదు. అయితే ఆమె తప్పక చురుకుగా యుండవలసిన పనిలేదు; ఆమె తప్పక విధేయురాలుగా యుండవలసియున్నది. మనము తప్పక చురుకుగా

ఉండవలసిన పనిలేదు. ఈ లోక సంభంధమైన పిల్లలను గూర్చి యేసు అన్నాడు, లేక ఈ రాజ్యపు పిల్లలు, వెలుగు పిల్లల కంటే ఈ చీకటి సంభంధమైన పిల్లలు ఎంతో చురుకైన వారు. (లూకా 16,8) మనము గొర్రెలుగా పోల్చబడ్డాము, గొర్రెలు కనీసము తమ్ముతాము నడిపించుకొనలేవు అవి తప్పక ఒక కాపరిని కలిగియుండ వలసి వున్నది. ఆయన మనలను ఎక్కడకు నడిపిస్తాడోనని, మనము ఆయన యొక్క గ్రహింపు పై మనము ఆధారపడాలని దేవుడు కోరుచున్నాడు. మనము చురుకుగా యుండాలని దేవుడు కోరుట లేదు. ఆమెన్. నీవు ఈ చిత్రమును చూస్తావా? నీవు నీ స్వబుద్ధిపై ఆధారపడవద్దు. (సామెతలు 3:7). నీ స్వబుద్ధిపై ఆధారపడవద్దు. ఆయన బుద్ధిపై ఆధారపడుము. అది ఎంత వ్యతిరేకముగా యున్నప్పటికిని లెక్కకాదు. ఆ దీపములు బయట ఎంత ప్రకాశముగా కనబడినప్పటికి లెక్కకాదు, దానిని పట్టించుకొనవద్దు. కేవలము ఆయన బుద్ధిపై ఆధారపడుము, ఆయన ఏమి చెప్పాడో అదే సత్యమైయున్నది. (171

స్త్రీ పురుషుల హృదయములలో లోబడుటకు, పరిశుద్ధాత్ముడు దేవుని ప్రేమ యొక్క నిధియైయున్నాడు. చూడండి? (18) ఒక మనిషి ఎంతో సంపూర్ణముగా సేవించగలడని నేను సంతోషిస్తాను. చివరకు అతనితో ఏమి చెయ్యాలో దయ్యమునకు అర్ధముకాదు. ఎంతగానో దేవునికి లోబడుము, చివరికి దయ్యము అంటాడు, "ఓ, అయ్యో అని దూరముగా వెళ్ళిపోతాడు. అది వినుట నాకు ఎంతమాత్రమును ఇష్టము లేదు అని వాడంటాడు". అది నిజము. నీవు దానిని ఎంతో పరిపూర్ణముగా చేయగలవు. (13)

ఆయనకు విధేయులైన వారికి దేవుడు పరిశుద్ధాత్మను ఇస్తాడు. కాబట్టి ఎవరు ఆయనకు లోబడ్డాడు? ఆయనను నమ్మినవారు మరియు ఆయనను అంగీకరించిన వారు, చూడండి? (అపో.కా.5:32 (19)

ఆత్మతో నింపబడిన క్రైస్తవ విశ్వాసి యొక్క ఋజువు, సత్యమును ఉత్పత్తి చేయుటకాదు (వాక్యము), కాని సత్యమును (వాక్యమును ) స్వీకరించుటయే, దానిని నమ్మి మరియు లోబడుటయే (1కొరింధీ 14:36-37), (20)

ప్రభువా, నీ వాక్యమును మాట్లాడు చుండగా మమ్మును దీవించుము. మాకు ఇవ్వబడిన వాగ్ధానము ఏమనగా గౌరవముగా, మరియు ఎంతో దైవిక క్రమశిక్షణతో, మా హృదయములో వాటిని పోషించుకొంటూ, ఉల్లసించుదుము గాక, ఏలయనగా మేము యేసు నామములో అరుగుచున్నాము. ఆమెన్ (21)

Reference

[1] "Blasphemous Names" (62-1104M), pg. 31

[2] "The Easter Seal" (65-0410), par: 172-174, 64, 86-88, 84, 128

[3] "It Is The Rising Of The Sun" (65-0418M), par 346

[4] "Who Do You Say This Is" (64-1227), par. 123-125

[5] "From That Time" (62-0713), par. E-58

[6] "Communion" (62-0204), par 30

[7] "Investments" (63-1116B), par. 245

[8] "A Paradox" (62-0128A), par E-35

[9] Jehovah Jireh" (61-0212M), par. E-39

[10] "The Super Sign" (63-1129), par 118

[11] Jehovah Jireh, Part 3" (62-0707), par. 168-169

[12] "Broken Cistems" (65-0123), par. 150-153

13] "Why Cry? Speak" (63-0714M), par. 173-174, 190

[14] "Does God Change His Mind About His Word" (65-0418E), par. 69-70

[15] "The Token" (64-0308), par. 131

[16] "Token" (63-0901M), par 338-340, 347-354

[17] "Oneness" (62-0211), par 69

[18] Trying To Do God A Service" (65-1127B), par. 232

[19] "Church Choosing Law For Grace" (61-0316), par. 66

[20] "Pergamean Church Age". CAB pg. 165

[21] "Who Is This Melchisedek" (65-0221E),par 3